క్లుప్తంగా

హుండీ కానుకల లెక్కింపు

శిరివెళ్ల: నల్లమల అటవీ ప్రాంతంలోని శ్రీ సర్వ నరసింహస్వామి ఆలయ హుండీల కానుకలను బుధవారం లెక్కించారు. స్వామి వారి ఉపాలయ హుండీ ద్వారా 41 రోజులకు సంబంధించి రూ.84,152 సమకూరింది. ప్రధాన ఆలయ హుండీ ద్వారా గతేడాది సెప్టెంబర్ 30 నుంచి నేటి వరకు రూ.3.58 లక్షలు లభించింది. ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ హరిశ్చంద్రారెడ్డి, ఈఓ నరసయ్య, చైర్మన్ రేవనూరు రామాంజనేయరెడ్డి, ధర్మకర్త నాగిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

కూలీలందరికీ 'ఉపాధి' పనులు



పనులను పరిశీలిస్తున్న ఏపీడీ బాలాజీనాయక్

నంద్యాల(అర్బన్): జాబ్ కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు కల్పిస్తామని ఎన్‌ఆర్ ఈజీఎస్ ఏపీడీ బాలాజీనాయక్ తెలిపారు. పనుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలోని చాబోలు గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను బుధవారం పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, నంద్యాల మండలానికి సంబంధించి ప్రభుత్వం 2.17 లక్షల పని దినాలను కల్పించిందని, సిబ్బంది ఇప్పటి వరకు 2.20 లక్షలు పనిదినాలు పూర్తి చేశారని వివరించారు. ఈసీ సలావుద్దీన్, టీఏ సురేఖ ఉన్నారు.

మార్చిలోపు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి



మాట్లాడుతున్న హౌసింగ్ డీఈ నాగరాజు

ఉయ్యాలవాడ : మార్చిలోపు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని హౌసింగ్ డీఈ నాగరాజు తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డీఈ మాట్లాడుతూ నియోజకవర్గంలోని 6 మండలాల్లో 9,513 గృహాలు లబ్ధిదారులు నిర్మాణం పూర్తి చేశారన్నారు. వారి వ్యక్తిగత ఖాతాల్లో ప్రభుత్వం బిల్లులు జమ చేసిందన్నారు. 2,716 గృహాలు వివిధ దశల్లో ఉన్నాయని, మార్చి నాటికి 751 గృహాలు పూర్తి చేయాలని ప్రభుత్వ లక్ష్యంగా నిర్దేశించిందని చెప్పారు. ఈ మేరకు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే వ్యక్తిగత మరుగుదొడ్లు 5,652 మంజూరు కాగా 1,369 పూర్తయ్యాయన్నారు. ఎంపీడీఓ రఘురాం, హౌసింగ్ ఏఈ నరసింహారావు, ఏపీఓ రవిప్రకాష్ పాల్గొన్నారు.


సంక్షేమాభివృద్ధి జగనన్నతోనే సాధ్యం



మహిళతో మాట్లాడుతున్న గంగుల అవంతిరెడ్డి

ఆళ్లగడ్డ: సంక్షేమాభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ జగనన్నను సీఎంగా గెలిపించుకుందామని వైఎస్సార్ సీపీ నాయకురాలు గంగుల అవంతిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని నాయీబ్రాహ్మణ కాలనీ, పాలసాగరం స్కూల్ వీధుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమె ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు నరసింహారెడ్డి, కౌన్సిలర్లు సుధాకర్‌రెడ్డి, బాలబ్బి, చక్రపాణి, రాజారెడ్డి, రమేష్‌గౌడ్, నజీర్ ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ షర్ఫుద్దీన్

రుద్రవరం: పోలింగ్ కేంద్రాల్లో వసతులపై ఆరా తీస్తున్నామని డీఎస్పీ షర్ఫుద్దీన్ తెలిపారు. మండలంలోని ఆలమూరు పోలింగ్ కేంద్రాన్ని బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆలమూరు, ఎర్రగుడిదిన్నె రెండు పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకమైనవిగా గుర్తించామని అక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ముందస్తుగా పరిశీలిస్తున్నామన్నారు. అలాగే సీఐ చంద్రబాబు కూడా మండలంలోని చిత్రేనిపల్లె,ముకుందాపురం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎస్‌ఐ నిరంజన్‌రెడ్డి ఉన్నారు.

శిరివెళ్ల: మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను డీఎస్పీ షేక్ షర్ఫుద్దీన్ బుధవారం తనిఖీ చేశారు. కేంద్రాలలో విద్యుత్, తాగునీరుపై ఆరా తీశారు. అనంతరం అత్యంత సమస్యాత్మక గ్రామమైన గోవిందపల్లెను సందర్శించారు. అక్కడ పోలీస్ పికెటింగ్‌ను తనిఖీ చేశారు.

విద్యార్థికి గాయాలు

ఆళ్లగడ్డ: స్థానిక వైపీపీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం బుధవారం ఓ విద్యార్థిపై చేయి చేసుకోవడంతో స్వల్పంగా గాయపడినట్లు తెలిసింది. పాఠశాల గోడలకు రంగులు వేయాలని హెచ్ఎం విద్యార్థులను ఆదేశించడంతో రంగులు వేస్తుండగా అందులో ఓ విద్యార్థి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని బెత్తంతో కాళ్లపై కొట్టడంతో స్వల్పంగా గాయపడ్డాడు. దీంతో సహచర విద్యార్థులు స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లి చికిత్స చేయించినట్లు సమాచారం.

సైరా

- బ్రిటిష్ వారి పాలిట సింహస్వప్నంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి
- రేనాటి సూర్యుడు, విప్లవ వీరుడిగా ఖ్యాతి
- తెల్లదొరలపై మొదటిసారిగా తిరుగుబాటు జెండా ఎరుగవేత
- ఖజానాను కొల్లగొట్టిన ధీరుడు
- నేడు 177వ వర్ధంతి

సైరా నారసింహారెడ్డి.. నీపేరే బంగారు కడ్డీ అనే జానపద గేయం రాయలసీమ ప్రజల్లో మనోధైర్యాన్ని నింపుతుంది. తెల్లదొరల నిరంకుశత్వ పాలనపై మొదటిసారిగా తిరుగుబాటు బావుట ఎగరవేసి రేనాటి సూర్యుడు, విప్లవ వీరుడుడిగా ఖ్యాతిగాంచాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి. ఆయన వీర మరణం పొంది నేటికి 176 సంవత్సరాలు.




ఉయ్యాలవాడ నారసింహారెడ్డి

ఉయ్యాలవాడ: కర్నూలు జిల్లా ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన సీతమ్మ, పెద్దమల్లారెడ్డి దంపతుల కుమారుడు నరసింహారెడ్డి. హైదరాబాద్ నవాబులు రాయలసీమ జిల్లాలైనా కర్నూలు, కడప, అనంతపురం, బళ్లారిని దత్తత మండలాలుగా ప్రకటించి బ్రిటీష్ వారికి దారాదత్తం చేశారు. పాలనలో నొస్సం ప్రధాన కేంద్రంగా బ్రిటీష్ పాలన కొనసాగేది. నరసింహారెడ్డి తాత జయరామిరెడ్డికి పన్నులు, భూమి శిస్తు వసూలు చేసే అధికారం అప్పగించారు. ఆయన మరణానంతరం వారసత్వంగా ఈ బాధ్యత నరసింహారెడ్డికి వర్తించింది. బ్రిటీష్ వారి నిరంకుశ పాలనను ప్రతిఘటించి మొదటిసారిగా 1842లోనే వారిపై తిరుగుబాటు బావుట ఎగరవేశాడు. దీంతో బ్రిటీష్ సామ్రాజ్యం వణికిపోయింది. తన పోరాటంలో కోవెలకుంట్ల తహసీల్దార్‌ను నరికి చంపడమే కాక బ్రిటీష్ వారి ఖజానాను అంతా కొల్లగొట్టాడు. వారిపై దాడి చేసిన ధీరత్వానికి స్థానికులు నారసింహుడుగా పిలుపుచుకుంటారు. దాడికి వణికిపోయిన బ్రిటీష్ వారు ఆయనను పట్టించిన వారికి 10వేల దినారాలు బహుమతిగా అందజేస్తామని ప్రకటించింది. ఎట్టకేలకు 1847లో సంజామల మండలం జగన్నాథగుట్టపై నరసింహారెడ్డిని ప్రాణాలతో పట్టుకుని బందిపోటు దొంగగా ముద్ర వేసి 1847 ఫిబ్రవరి 22న కోవెలకుంట్ల పట్టణ సమీపంలోనున్న జుర్రేరు వాగు ఒడ్డున ఉరిదీశారు. ఆయన మరణించి సరిగ్గా వంద సంవత్సరాలకు స్వాతంత్ర్యం సిద్ధించింది. నాటి నుంచి భారతీయులు ఆయనను రేనాటి సూర్యుడిగా పిలుచుకుంటుంటారు. ఇప్పటికీ కూడా రైల్వే స్టేషన్లు, ఆర్టీసీ బస్టాండ్లలో నరసింహారెడ్డి పేరుపై సైరా నారసింహారెడ్డి.. నీపేరే బంగారు కడ్డీ అన్న జానపద గేయాలు వినిపిస్తాయి. ఏటా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతిని ఆయన వంశస్తులు, రేనాటి సూర్యచంద్రుల స్మారక సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.



నారసింహారెడ్డి వినియోగించిన ఫిరంగి



నరసింహారెడ్డి కొల్లగొట్టిన అప్పటి ట్రెజరీ ఉన్న ప్రాంతం



ఉయ్యాలవాడలోని నరసింహారెడ్డి కోట

రేపటి నుంచి హ్యాండ్ బాల్ పోటీలు

నంద్యాల(న్యూటౌన్): ఈనెల 23, 24 తేదీల్లో పట్టణంలోని డాక్టర్ రామలింగారెడ్డి మహిళా డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో రాష్ట్రస్థాయి మహిళా హ్యాండ్‌బాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ కమిటీ ప్రతినిధులు నిమ్మకాయల సుధాకర్, మహబూబ్ బాషా, రాజ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం వారు మట్లాడుతూ హ్యాండ్ బాల్ పోటీలను ఎస్పీ రఘువీర్‌రెడ్డి ప్రారంభిస్తారని, పోటీలు లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిన నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతిభ చూపిన క్రీడాకారులను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తారన్నారు.

రేపు శిరివెళ్లలో ఉరుసు

శిరివెళ్ల: ఈ నెల 23వ తేదీన మండల కేంద్రంలో శ్రీ హజరత్ సయ్యద్ షానేషావలి ఉరుసు నిర్వహిస్తామని నిర్వాహకులు బుధవారం తెలిపారు. 22న గంధం, 23న ఉరుసు 24న జార్తలు ఉంటాయని చెప్పారు. ఉరుసు రోజు బెంగళూరు, ముంబై వారితో ఖవ్వాళి పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు.

మహారాజ శ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో
E.P. No. 40/2017 in O.S. No. 398/2015
భాష్యం తిరుపేలమ్మ -Vs- .. డి.హెచ్.ఆర్.
1) భానుముక్కల నారాయణమ్మ
2) భానుముక్కల శ్రీనివాసులు @ జి.శ్రీనివాసులు .. జె.డి.ఆర్లు

వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయటం ఏమనగా! డి.హెచ్.ఆర్ తనకు రావలసిన అమలు అర్జీ మొత్తం రాబట్టుకొనుటకు జె.డి.ఆర్.ల పైన అమలు అర్జీ దాఖలు చేసి షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు ద్వారా బహిరంగ వేలం వేయుటకు అమలు అర్జీ దాఖలు చేసియున్నది. షెడ్యూలు దాఖలా ఆస్తిని తేది 12-3-2024 ఉదయం 10-30 గంటలకు పై కోర్టు ఎదుట వేలం వేయుటకు నిర్ణయించియున్నారు. కాబట్టి సదరు వేలం విషయంలో జెడిఆర్‌లు అయిన మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు ఎదుట 12-3-2024వ తేది ఉదయం 10.30 గంటలకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలసినదిగా తెలియజేయడమైనది. లేనంతట మీ పరోక్షమందు షెడ్యూలు దాఖలా ఆస్తి వేలం వేయబడునని తెలియజేయడమైనది.

షెడ్యూలు: కర్నూలు జిల్లా (ప్రస్తుతము నంద్యాల జిల్లా), నంద్యాల సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, నూనెపల్లి గ్రామ పరిధిలోని ఇంటి ఆస్తి మరియు వివరాలు ఈ క్రింది విధంగా అందించబడ్డాయి. **సర్వే నెంబర్: 383/2, ఇంటి నెంబరు: 28/622, (డోర్ హెచ్.నెం. 28/662ఎలో)**
సరిహద్దులు తూర్పు: వద్దే వెంకటస్వామి ఇల్లు, **పడమర:** బి.నారాయణమ్మ ఇల్లు, **ఉత్తరము:** నాగభూషణం ఇల్లు, **దక్షిణము:** రోడ్డు. **సైట్ కొలతలు: తూర్పు-పడమర:** 49 అడుగులు, **ఉత్తరం-దక్షిణం:** 13 అడుగులు, **ఇంటి కొలతలు: తూర్పు-పడమర:** 28 అడుగులు, **ఉత్తరం-దక్షిణం:** 10.5 అడుగులు.
డి.హెచ్.ఆర్ విలువ: రూ. 4,00,000/-,యస్.ఆర్.ఓ. విలువ, రూ. 5,99,403/-, అమీనా విలువ: రూ. 5,00,000/-
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు) వాయిదా: 12-3-2024
శ్రీ ఏ.చంద్రశేఖర్ రావు, శ్రీ కె.వి.పవన్‌కుమార్, డి.హెచ్.ఆర్.తరపు అడ్వకేట్స్, నంద్యాల.

సంక్షేమ వారధులు వలంటీర్లు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి.



దొర్నిపాడులో చాకరాజువేముల వలంటీర్లను సన్మానించిన ఎమ్మెల్యే గంగుల

ఆళ్లగడ్డ: ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా ఉంటూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను అందిస్తున్న వలంటీర్ల సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆళ్లగడ్డ మున్సిపాలిటీ, రూరల్ మండల పరిధిలోని వలంటీర్ల సన్మాన కార్యక్రమం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వలంటీర్లను సత్కరించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పథకాల అమలులో వలంటీర్ వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను సకాలంలో లబ్ధిదారులకు చేరవేడంలో వారి సేవలు అభినందనీయమన్నారు. 87 శాతం ఇళ్లకు సంక్షేమ పథకాలు అందాయంటే ఇదంతా వారి ఘనతేనన్నారు. సీఎం జగనన్న చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు, వైస్ చైర్మన్ నాయబ్‌రసూల్, ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, పట్టణ కన్వీనర్ నరసింహారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, సింగం వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

సైనికుల్లా పనిచేయాలి

దొర్నిపాడు: ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు వారధులుగా ఉన్న వలంటీర్లు మనందరి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వచ్చేందుకు సైనికుల్లా శ్రమించాలని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సూచించారు. బుధవారం స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో వలంటీర్ల వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 136 మంది వలంటీర్లను ఘనంగా సత్కరించారు. కోవిడ్ సమయంలో వలంటీర్లు చేసిన సేవలను కొనియాడారు. కేవలం వలంటీర్ల ద్వారానే ప్రజలకు సంక్షేమాన్ని సీఎం జగనన్న అందించారని గడప గడపకు వెళ్లి మరోసారి పథకాల లబ్ధిని వివరించాలన్నారు. గత ఐదేళ్లగా మన ప్రభుత్వంలో నియోజకవర్గం ప్రశాంతంగా ఉందని మోసాలు, కబ్జాలు చేసేవారు పగటి వేశగాళ్ల లాగా తిరుగుతున్నారని జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ శకుంతల, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బత్తుల నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల వైస్ ప్రెసిడెంట్స్ మోహన్‌నాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శివారెడ్డి, సచివాలయ కన్వీనర్లు శ్రీపతిప్రసాద్, శంకర్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, సర్పంచులు మాధవీలత, శివరామిరెడ్డి, ఎంపీడీఓ సుబ్బారెడ్డి, రఫీ, శాంతయ్య, చిన్న మద్దిలేటి, మహేష్ పాల్గొన్నారు.

రైతుల నమ్మకాన్ని చూరగొనాలి

చాగలమర్రి: రైతులకు ఆదుకోనే జగనన్నను మళ్ల ముఖ్యమంత్రిని చేసుకుందామని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక చింతలచెరువు రస్తాలో నూతనంగా ఏర్పాటైన కేఎంఆర్ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులు, క్రిమిసంహారక మందులు సరసమైన ధరలకు విక్రయించి వారి నమ్మకాన్ని చూరగొనాలని దుకాణం యజమానులు రఫీ, దాదాపీర్‌కు సూచించారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

చాగలమర్రి: విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని స్థానిక కేజీబీవీ ప్రత్యేక అధికారిణి సునీత ఆకాంక్షించారు. బుధవారం పాఠశాలలో పది, ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యను పూర్తి చేసుకొని వెళ్తున్న విద్యార్థినులతో కలిసి సరస్వతి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

కిసాన్ సంఘ్ సభ్యత్వం ప్రారంభం

నంద్యాల(వ్యవసాయం): పట్టణ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సంస్థ కార్యదర్శి కిసాన్ మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించారు. మొదటి సభ్యత్వం రామకృష్ణ విద్యాసంస్థల అధినేత రామకృష్ణారెడ్డి స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా రైతులంతా ఒక్కటే అనే నినాదంతో హర్ కిసాన్ హమారా నేత అంటూ భారతీయ కిసాన్ సంఘ్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. అన్నెం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

సేవలకు సత్కారం

- మున్సిపల్ పరిధిలో ఉత్తమ సేవలందించిన 985 మంది వలంటీర్లకు పురస్కారాలు
- 2సేవా వజ్ర, 11 సేవారత్న, 972సేవా మిత్రతో సత్కారం
- ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించండి
- ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి



వలంటీర్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి

నంద్యాల(సిటీ): సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందజేయడంలో వలంటీర్ల పాత్ర కీలకమని, వారి నిస్వార్థ సేవలకు ప్రభుత్వం గౌరవించి సత్కరిస్తుందని ఎమ్మెల్యే శిల్పారవిచంద్ర కిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ టౌన్ హాల్‌లో మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పట్టణంలోని 48 వార్డులలో విధులు నిర్వర్తిస్తున్న 1,027 మంది వలంటీర్లలో ఇద్దరికి సేవా వజ్ర, 11 మందికి సేవా రత్న, 972 మందికి సేవా మిత్ర పురస్కారాలు అందజేశారు. ముందుగా పలువురు వలంటీర్లు ఈ ప్రభుత్వంలో పొందిన గుర్తింపుపై తమ అనుభూతులను పంచుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనదక్షతలో భాగంగా తీసుకొచ్చిన వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పాదయాత్ర నుంచి పుట్టిన సచివాలయ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు చంద్రబాబు అండ్ బ్యాచ్ దుష్ప్రచారాం చేస్తుందని వాటన్నింటినీ తిప్పి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్లు శశికళరెడ్డి, సునీతఅమృతరాజ్, చంద్రశేఖర్, ఎంఎస్ఎంఈ కాజీ అబుల్ కలాం, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టిశ్రీధర్, పాంషావలి, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు టీవీ రమణ, దేశం సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా మాతృభాష దినోత్సవం



వెంకటరమణ మూర్తిని సన్మానిస్తున్న దృశ్యం

నంద్యాల(వ్యవసాయం): అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని పరవస్తు చిన్నయ్య సూరి సాహితీ సమితి ఆధ్వర్యంలో బుధవారం ఓ ప్రైవేటు పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పద్యకవి వైష్ణవ వెంకట రమణమూర్తి ముఖ్యఅతిథిగా హాజర్రై మాట్లాడారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు. కవులు కొప్పుల ప్రసాద్, మాబాషా, ప్రసాద్, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చాగలమర్రి: శ్రీకృష్ణదేవరాయులు తెలుగు భాషను కీర్తించారని చాగలమర్రి ఎంఈఓ అనురాధ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీచైతన్యభారతి ఉన్నతపాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

రుద్రవరం: తువ్వపల్లె తిప్పమీదున్న ఏపీ మోడల్ పాఠశాలలో బుధవారం మాతృభాష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు,ఉపాధ్యాయులు గిడుగు రామ్మూర్తి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

నంద్యాల(వ్యవసాయం/న్యూటౌన్): మాతృభాష విజ్ఞానానికి పునాదిగా నిలుస్తుందని, తెలుగు భాషను పరిపుష్టం చేసుకోవడం మనందరి కర్తవ్యమని మాతృభాష పరిరక్షణ సమితి కార్యదర్శి అన్నెం శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక జూనియర్ కళాశాలలో బుధవారం తెలుగుభాషా వికాసం మనకర్తవ్యం అనే అంశంపై సాహితీ సదస్సు నిర్వహించారు. నంద్యాల పింగళి సూరన శాఖా గ్రంథాలయంలో సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో తెలుగుభాష ఔన్నత్యంపై కవి సమ్మేళనం నిర్వహించారు.

చెక్కుల పంపిణీ

నంద్యాల(న్యూటౌన్): శిల్పా సహకార్ బ్యాంక్‌లో శిల్పా మహిళా సహకార్ చైర్‌పర్సన్ శిల్పానాగినిరెడ్డి ఆధ్వర్యంలో 211 మంది మహిళలకు రూ.29.87లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి బుధశారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవలు అందించేందుకు పోటీ పడాలని సూచించారు.

నేడు రేనాటి సూర్యచంద్రుల సంస్మరణ సభ

నంద్యాల(వ్యవసాయం): ప్రథమ స్వాతంత్ర్య సమర యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి, కలియుగ దాన కర్ణుడు బుడ్డా వెంగళరెడ్డి సంస్మరణ సభను గురువారం ఏర్పాటు చేస్తున్నట్లు రేనాటి సూర్యచంద్రుల స్మారక సమితి సభ్యులు కర్నాటి రామకృష్ణారెడ్డి, అంతర్జాతీయ విశ్రాంత శాస్త్రవేత్త డాక్టర్ రవీంద్రనాథ్ బుధవారం తెలిపారు. స్థానిక రామకృష్ణ డిగ్రీ కాలేజీ వివేకానంద ఆడిటోరియంలో సాయంత్రం 5గంటలకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, శిల్పా చక్రపాణిరెడ్డి, శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, కాటసాని రామిరెడ్డి, గంగుల బిజేంద్రారెడ్డిలు పాల్గొంటారని వివరించారు.

నేడు వలంటీర్లకు వందనం

ఉయ్యాలవాడ : వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని 132 మంది వలంటీర్లకు గురువారం అవార్డులు, నగదు ప్రోత్సాహకాలు అందజేయనున్నట్లు ఎంపీడీఓ రఘురాం తెలిపారు. బుధ వారం ఆయన మాట్లాడుతూ స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గురువారం నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మనందరెడ్డి, జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి వారిని సత్కరిస్తారని వివరించారు.

నంద్యాల(అర్బన్): మండల సచివాలయాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న గ్రామ వలంటీర్లకు గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ డాక్టర్ సౌభాగ్యం బుధవారం తెలిపారు.

విద్యార్థులు పట్టుదలతో రాణించాలి

గోస్పాడు: విద్యార్థులు పట్టుదలతో రాణించి సమాజంలో అత్యున్నత స్థాయికి ఎదగాలని ఎంపీడీఓ నాగఅనసూయ, ఎంఈఓ అబ్దుల్‌కరీం ఆకాంక్షించారు. స్థానిక మోడల్ స్కూల్‌లో బుధవారం పాఠశాల 11వ వార్షికోత్సవంలో భాగంగా ఆదర్శ నవరంగ్ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ ఖాజాహుసేన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. హాజరు శాతం, ఎస్ఏ-1 పరీక్షలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులు, ఆటల పోటీల్లో ప్రతిభ చూపిన వారికి మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. సర్పంచ్ ప్రమీల, ఎస్ఐ మల్లికార్జున పాల్గొన్నారు.

భవన నిర్మాణలు పూర్తి చేయాలి



మాట్లాడుతున్న చీఫ్ ఇంజినీర్ కృష్ణారెడ్డి

గోస్పాడు: ప్రాధాన్యత భవన నిర్మాణాలను త్వరగా పూర్తయ్యేలా చూడాలని ఎన్ఆర్ఈజీఎస్ పంచాయతీరాజ్ చీఫ్ ఇంజినీర్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. నంద్యాల పంచాయతీరాజ్ శాఖ కార్యాలయంలో బుధవారం సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు, బల్క్ మిల్క్ కేంద్రాలు, డిజిటల్ లైబ్రరీల భవన నిర్మాణాలు చేపట్టిందన్నారు. రాష్ట్రంలో మొత్తం 10,891 సచివాలయ భవనాలు మంజూరు కాగా 6,870, రైతు భరోసా కేంద్రాలు 10,330లో 5,322, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు 8,039లో 3,087 భవనాల నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. సచివాలయాలకు రూ.2,500 కోట్లు, రైతు భరోసా కేంద్రాలకు రూ.1,200 కోట్లు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లకు రూ.733 కోట్లు నిధులను జమ చేశామన్నారు. సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.460 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. ఈ పనులన్నీ మార్చి చివరి నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.in. బ్రాంచ్ కార్యాలయము: డి.నెం. 19/228 & 229, [illegible]

డిమాండ్ నోటీసు

[illegible]

ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా
1) [illegible] చంద్రమోహన్‌రెడ్డి, [illegible] ఆళ్లగడ్డ గ్రామం మరియు మండలం, నంద్యాల జిల్లా
2) [illegible] సుజన కుమారి, భర్త ఎ.చంద్రమోహన్ రెడ్డి [illegible] ఆళ్లగడ్డ గ్రామం మరియు మండలం, నంద్యాల జిల్లా
3) [illegible] గంగాధర్‌రెడ్డి, [illegible] ఆళ్లగడ్డ గ్రామం మరియు మండలం, నంద్యాల జిల్లా

ఎన్‌పిఏ తేది: 08.09.2023
డిమాండ్ నోటీసు తేది: 09.02.2024
డిమాండ్ నోటీసు అమౌంట్: రూ. 1,06,97,327/- (ఒక కోటి ఆరు లక్షల తొంభై ఏడు వేల మూడు వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే)
ఋణ మొత్తం రూ.65,00,000

స్థిరాస్తి వివరములు:- (CUDP2TF2208100003)

[illegible]

ప్రదేశం : కడప
తేది : 21.02.2024

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్